నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, గురువారం 21 నవంబర్ 2024 | MAHABUBNAGAR NARAYANPET

హరీశ్‌రావును కలిసి సమస్య వివరిస్తున్న వికలాంగుడు బొజ్జానాయక్

## ఇచ్చింది, కూల్చింది కాంగ్రెస్సే..

- బతుకు రోడ్డున పడిందని హరీశ్‌రా వు ఎదుట దివ్యాం గుడి ఆవేదన

మూసా పేట(అడ్డాకుల), నవంబర్ 20 : ఇల్లు మంజూరు చేసిన కాం గ్రెస్ ప్రభుత్వమే.. నేడు కూల్చివేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎదుట గిరిజన దివ్యాంగుడు గోడు వెళ్ల బోసుకున్నాడు. అడ్డాకుల మండలం తిమ్మా యిపల్లి తండాకు చెందిన బొజ్జానాయక్ హరీశ్‌రా వును కలిశారు. దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి పాలనలో మహబూ బ్‌నగర్‌లో ఇచ్చిన ఇందిరమ్మ ఇం ట్లోనే ఉంటూ పింఛన్‌తో కాలం వెళ్లదీశానన్నారు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని కూడా చూడకుండా.. రేవం త్‌రెడ్డి సర్కారు మా ఇండ్లను అర్ధరాత్రి పూట వచ్చి సామాన్లు కూడా తీసు కోనీయకుండా కూల్చడంతో మా బతుకులు రోడ్డున పడ్డా యన్నారు. తిండి లేదు, కట్టు కోడానికి బట్టలు లేవని, భార్య కూడా దివ్యాంగు రా లేనని, పిల్లలతో రోడ్డుపై నిద్రపోతున్నామని కంటతడి పెట్టుకున్నాడు. అధైర్య ప డొద్దని.. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని హరీశ్‌రావు ధైర్యం చెప్పారు.


లక్ష్మీపురంలో రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

## నిండా మోసం..

మహాలక్ష్మి పథకం కింద మహి ళలకు రూ.2,500 ఇస్తానని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని హరీశ్‌రావు దుయ్యబ ట్టారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కూడా మహి ళలకు రూ.3 వేలు ఇస్తామని తప్పుడు హామీ ఇచ్చారని ధ్వజ మెత్తా రు. వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్పా ప్రజలు, మ హి ళలకు పని కొచ్చే ఒక్క మాట కూడా చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు పెట్టి పేదలకు వైద్యం అందు బాటులోకి తెచ్చి విద్యార్థులకు వైద్య విద్యను అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. పా ల ములు జిల్లాలో ప్రతి ఇంటికీ కృష్ణా జలాలను మిషన్ భగీరథ ద్వారా అందించింది కేసీఆర్ అని అన్నారు.

## 'పాలమూరు'ను సస్యశ్యామలం చేశాం..

50 ఏండ్లు కాంగ్రెస్ పార్టీ, పదహా రేండ్లు టీడీపీ ఉమ్మడి రా ష్ట్రాన్ని పాలించినా.. ఈ జిల్లాకు తాగు, సాగునీరు ఇవ్వ లేని ధ్వజమెత్తారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పెండింగ్ ప్రా జెక్టులను రూ.4 వేల కోట్లు ఖర్చుపెట్టి రన్నింగ్‌గా మార్చి ఆరు న్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందించామన్నారు. కల్వకుర్తి పం ప్ హౌస్ వద్ద నిద్ర చేసి మరీ పనులు చేయించామన్నారు. కాంగ్రెస్, టీడీపీలు పాల ములును వలసల జిల్లాగా మారిస్తే.. వలసలను వాపస్ తెచ్చిన చరిత్ర కేసీఆర్‌దే అన్నారు. ఈరోజు పంటలు పండితే ఆ గొప్పతనం మాదని సిగ్గులేకుండా చెప్పు కోవడం కాదు.. పంటలు పండడానికి కృషి చేయాలన్నారు. చెరువులు బాగు చేసి.. ప్రాజెక్టులు, చెక్‌డ్యాంలు కట్టడంతో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం పండుగలా మారింద న్నారు. రైతుల సంక్షేమం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేసిన నాయకుడు కేసీఆరే అని అన్నారు. 2014లో రాష్ట్రంలో 30 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు మాత్రమే పండేవని, కేసీఆర్ దిగి పోయే నాటికి కోటీ 59 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండా యని తెలిపారు. 30 లక్షల నుంచి కోటీ 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించే స్థాయికి తెలంగాణ చేరిందంటే అది కేసీఆర్ కృషే అన్నారు. కేసీఆర్ ఘనతను తమదిగా చె ప్పుకోవడం సిగ్గుచేటని ధ్వజ మెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ చ్చినంక ఒక ప్రాజెక్ట్ అయినా కట్టారా..? ఒక్క చెరువు అయి నా తవ్వారా..? కనీసం రైతుబంధు అయినా ఇచ్చారా..? ఏదీ చేయకుండా పంటల సాగు పెరి గిందని ఎలా చెప్పుకుం టారన్నారు. నిన్న వరంగల్‌లో మహి ళల మీటింగ్ పెడితే వారు ఏదైనా శుభవార్త చెప్తారేమో అనుకున్నారు. కానీ ఒక్క మంచి పని అయినా మీరు చేశారా..? అని నిల దీ్శారు. కేసీ ఆర్ కల్యా ణలక్ష్మి కోసం రూ.11 వేల కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. మహిళలకు బతుకమ్మ చీరలు ఇచ్చింది.. షీ టీమ్స్ తో మహి ళలకు రక్షణ కల్పించింది కేసీఆరే అని అన్నారు.

కురుమూర్తి స్వామి ఉద్దాలను దర్శించుకుంటున్న మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే

## కురుమూర్తి సన్నిధిలో 'తన్నీరు'

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 20 : చిన్నచింతకుంట మండలం అమ్మా పుల్ సమీపంలో పేదల తిరుప తి తా పేరుగాంచిన కురు మూర్తి స్వామిని మాజీ మంత్రి హరీశ్‌రావు.. జిల్లా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. అంతకుముందు అర్చకులు పూర్ణకుం భ ముతో స్వాగతం పలికారు. అనంతరం గోత్రనామాలతో అర్చనలు చేసి ప్రత్యేక పూజలు చేయించారు. అర్చక బృం దం శాలువాతో సన్మానించారు. గులాబీ కార్యకర్తలు కురుమూర్తి కొండకు భారీ సం ఖ్యలో తరలివచ్చి హరీశ్‌రా వు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మె ల్యేలు ఆల వెంక ట్‌రేశ్వర్‌రెడ్డి, గువ్వల బాలరాజు, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ శాట్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వరి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోటరాము, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతిని ధులు, ఈవో మదనేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, చిత్రంలో మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీ, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు

# అబద్ధాలకోరు రేవంత్

- పాల ములు పేరును చెడ గొడతున్నాడు
- గ్యారెం టీల్చేదాకా పోరాటం ఆగదు
- ఏడాదిలో ఒక్క చెరు వైనా తవ్వాడా? ఒక్క ప్రాజెక్టు అయిన కట్టాడా?
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు మొండిచేయి చూపిన ఘనుడు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
- కురు మూర్తి స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రులు, మాజీ ఎమ్మె ల్యేలు
- బీఆర్ఎస్ నేతలకు ఘన స్వాగతం

మహ బూబ్‌నగర్, (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/మూసాపేట, నవంబర్ 20 : 'ఆరు గ్యారెంటీలు వచ్చేదాకా పోరాడుతాం.. ప్రజ లకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా వదిలేదే లేదు'.. అని మా జీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బు ధవారం మహ బూబ్‌నగర్ జిల్లా నీసీ కుంట మండలం లోని కురు మూర్తి స్వామిని మాజీ మంత్రులు, మాజీ ఎమ్మె ల్యేలతో కలిసి ఆయన దర్శిం చుకున్నారు. అంతకుముందు భూ త్వూర్, మూసాపేట, అడ్డాకుల, కొత్త కోట, మదనా పురం మండ లాల్లో హరీశ్‌రావుకు బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు. అనం తరం కురుమూర్తి ఆలయానికి మెట్లు ఎక్కి వెళ్లి స్వామిని దర్శించు కున్నారు. అమ్మాపూర్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ సీ ఎం రేవం త్‌రెడ్డిపై తీవ్రస్థా యిలో విరుచుకుపడ్డారు. ఎన్ని తిట్లు అ యినా మేము భరిస్తాం.. కానీ ప్రజలను మోసం చేస్తే మాత్రం ఊ రు కోమని హెచ్చరిం చారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహి ళలకు రూ.2,500, రైతు భరోసా రూ.15 వేలు, విద్యార్థులకు వి ద్యా భరోసా కార్డు, ఇందిరమ్మ ఇండ్లు.. ఇలా ఇస్తానన్న ఏ ఒక్కటీ ఇవ్వకుండా మోసం చేశాడని ధ్వజమెత్తారు. హైడ్రా, మూసీ పే రుతో ఇండ్లను కూలగొట్టడం తప్పా.. ఇండ్లు కట్టడం రేవం త్‌రె డ్డికి తెలి యదంటూ ఎద్దేవా చేశారు. అందుకే నువ్వు ఎనుముల రేవం త్‌రె డ్డివి కాదు.. ఎగ తాళ రేవంత్‌వి అన్నారు.

**పాలమూరుపై ఎందుకింత పగ..**

తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్ మంజూరు చేసిన మొట్ట మొదటి ప్రాజెక్ట్ పాల ములు ఎత్తి పోతల పథకం.. ఆ ప్రాజెక్టును అడ్డు కోవడానికి కోర్టులో కేసులు వేసి భూసేకరణ కాకుండా అడ్డు కున్నది నాటి కాంగ్రెస్ పార్టీయే అని గుర్తు చేశారు. అయినా సరే ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి కేసీ ఆర్ కృషి చేశారు. పనులు దాదాపు చివరి దశలో ఉన్నా.. నిధుల కేటా యింపులో ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. ఇప్పటి కైనా పనులు పూర్తి చేసి ఉమ్మడి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వా లని డిమాండ్ చేశారు. మీరు అధికారంలోకి వచ్చి ఏడాది కావ స్తున్న కాలంలో పనులు పూర్తి చేసి ఉంటే ఈసారి శ్రీశైలం డ్యాం నుంచి సముద్రానికి నీళ్లు వృథాగా వెళ్లే పరి స్థితి వచ్చేది కాదన్నారు.

**రైతుల బాగోగులు తెలుసుకొని..**

ధాన్యం కొనుగోలు కేంద్రంలో మల్లయ్య అనే రైతుతో హరీశ్ రావు మాట్లాడారు. సన్న వడ్లు కొను గోలు కేంద్రానికి తెచ్చి25 రోజులు ఎదురుచూసి బయట తక్కువ రేటుకి అమ్ముకున్నానని సదరు రైతు తెలిపాడు. ప్రభుత్వం కొర్రీలు పెట్టి ధాన్యాన్ని కొను గోలు చేయకపోతే సన్నవడ్లను బయట అమ్మినట్లు మహిళా రైతు శాంతమ్మ వాపో యింది. నెల రోజులుగా కొనుగోలు కేంద్రానికి వడ్లు తెస్తే ఇప్పటివరకు కొన లేదని కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశా రు. నెల కిందట ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 90 లక్షల మెట్రిక్ టన్నుల ధా న్యాన్ని కొంటామని ప్రకటించారని, నిన్న సివిల్ సప్లయ్ కమిష నర్ చౌహాన్ 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటామని ప్రక టించా రు.. నెల రోజుల్లో కేవలం 20 లక్షల మెట్రిక్ టన్నులు దళా రుల పాలైందని వారు చెప్పకనే చెప్పారన్నారు. పెట్టుబడి సాయం ఇవ్వలేదు.. రుణమాఫీ చేయ లేదు.. అయినా సరే ధాన్య మైనా కొం టారనుకుంటే కనీసం అవి కొనుగోలు చేసే తెలివి కూడా ఈ ప్రభు త్వానికి లేదని దుయ్యబట్టారు. కేసీఆర్ పాలనలో చివరి గింజ వర కూ ప్రభుత్వం కొను గోలు చేసిందనీ గుర్తు చేశారు. పత్తి రైతుల నుం చి 25 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని చెప్పారు.. నిన్నటి వర కు కొన్నది కేవలం లక్షా 30 మెట్రిక్ టన్నుల పత్తి మాత్రమే అన్నా రు. రూ.7,520 మద్దతు ధర రావాల్సిన తెల్లబంగారానికి రూ.5 వేలకే అమ్ముకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. వంద రోజు ల్లో ఆరు గ్యారెం టీను అమలు చేస్తామని హామీ ఇచ్చి 350 రోజు లు కావస్తున్నా వాటి ఊసెత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలన్నీ అమలు చేయాలని, మంచి పరిపాలనను అందించా లని కురుమూర్తి స్వామిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ నిరంజ న్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మె ల్యేలు ఆల వెంక ట్‌రేశ్వర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీని వాస్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ రజినీసాయిచంద్, మాజీ చైర్మన్లు ఇంతియాజ్ ఇసాక్, పార్టీ నాయ కులు రాజ శేఖర్‌రెడ్డి, బస్వరా జ్‌గౌడ్, రాజేశ్వరి, రాము ఉన్నారు.

శ్రీకాంత్‌గౌడ్‌తో మాట్లాడుతున్న హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్

## ప్రశ్నించేవారిపై తప్పుడు కేసులా?

- మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫైర్
- శ్రీకాంత్‌గౌ డ్‌కు బెయిల్, పార్టీ శ్రేణుల పరామర్శ

మహ బూబ్‌నగర్, నవంబర్ 20 : ప్రజల ప క్షాన ప్రశ్నించే వారిపై ప్రభుత్వం తప్పుడు కేసు లు నమోదు చేస్తుందని మాజీ మంత్రి, సిద్ధి పేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరో పిం చారు. అ క్రమ కేసులో జైలుకు వెళ్లిన మహ బూబ్‌నగర్ బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాం త్‌గౌడ్ బుధవా రం సాయంత్రం జిల్లా జైలు నుంచి బెయిల్‌పై విడుదల య్యారు. మాజీ మంత్రి శ్రీ నివాస్ గౌడ్ తమ్ముడిపై పోలీసులు అక్రమ కేసుల్లో శ్రీకాం త్‌గౌ డ్‌ను బా ధ్యుడిగా చేస్తూ గత నెలలో కోర్టు ఎ దుట హాజరుపర్చగా 14రో జులు రి మాండ్ విధిం చారు. జిల్లా జైలులో ఉంటున్న శ్రీకాం త్‌గౌడ్‌కు 27 రోజుల తర్వాత కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెల్లడించింది. జైలు నుంచి విడుదులైన శ్రీకాంత్‌గౌ డ్ పాలకొండలోని ఫాంహౌస్‌కు హరీశ్‌రావు చేరు కొని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూలగొ ట్టిన అం ధుల, దివ్యాం గుల ఇండ్లను నిర్మించి ఇవ్వాలని అడి గినందుకు శ్రీకాం త్‌గౌడ్‌పై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేసి జైలుకి పంపించారని విమర్శించారు. శ్రీనివాస్‌గౌడ్ కుటుంబాన్ని రాజ కీయంగా ఎదు ర్కొ న లేక తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపిం చా రు. ధైర్యంగా ఉండాలని.. పార్టీ అండగా ఉంటుంద ని ఆభయమిచ్చారు. నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, కేసులకు భయపడొద్దని కోరా రు. అలాగే మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీ న్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ మన్నె, మాజీ ఎమ్మెల్యే లు ఆల, గువ్వల, మాజీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివా స్, రజినీ, అభిలా ష్‌రావు శ్రీకాంత్‌గౌ డ్‌ను కలిసి పరా మర్శించారు. బెయిల్‌పై విడుదులైన శ్రీకాంత్‌గౌ డ్‌ను పరామర్శించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరు కొన్నారు.

## కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే..

మదనా పురం, నవంబర్ 20 : మదనా పురం మండలం లక్ష్మీపురం సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు పరి శీలించి, రైతుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు శాంతమ్మ, లక్ష్మయ్య మాట్లాడు తూ 'కేసీఆర్ ఉన్నప్పుడే రైతుల బతుకులు బాగుండే.. 24 గంటల ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం కింద రైతుబంధు సరైన సమయంలో ఇవ్వడంతోపాటు ధాన్యం కొనేది. ఇప్పు డు కాంగ్రెస్ పాలనతో ఇవన్నీ కనిపించడం లేదు. చేతికొచ్చిన పంటను ప్రభుత్వానికి అమ్మితే మద్దతు ధర తోపాటు బోనస్ వస్తాయని ఆశపడితే ఉత్తదే అయ్యింది. పంట కోసి నెల రోజు లుగా ఎదురు చూశాం. చివరికి బయట రూ.2,100కు అ మ్ముకున్నం. పాలిచ్చే (బీఆర్ఎస్) ప్ర భుత్వాన్ని వదులుకొని దున్నపో తు(కాంగ్రెస్)ను తెచ్చుకున్నం' అని మాజీ మంత్రు లు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు ఆల వెంకట్‌రేశ్వర్‌రెడ్డి, గువ్వల బాలరాజు, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఎదుట వాపోయారు.

**రుణమాఫీ కూడా కాలే..**

రైతు కృష్ణయ్య మాట్లాడుతూ 'సీఎం రేవంత్‌రెడ్డి రైతులం దరికీ రుణమాఫీ చేశామని చెప్పుకుంటుండు. కానీ నాలాంటి చాలామందికి మాఫీ కాలేదు' అని విచారం వ్యక్తం చేశాడు. ఇందుకు మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ఆరు గ్యా రెంటీల పేరిట మాయమాటలు చెప్పి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డా రు. ప్రభుత్వం మెడలు వంచి హామీలు అమలయ్యే వరకు ప్రజల కోసం బీఆర్ఎస్ తరపున కొట్లాడుతామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలి పిం చాలని విజ్ఞప్తి చేశారు.

జడ్చర్లలో హరీశ్‌రావును సన్మానిస్తున్న నాయకులు

## మాజీ మంత్రులకు ఘనస్వాగతం

జడ్చర్ల/భూ త్వూర్/ముసా పేట/అడ్డాకుల/మదనాపు రం, నవంబర్ 20 : కురుమూర్తి ఉత్సవాల్లో భాగంగా బుధ వారం మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్వామి వారిని దర్శిం చుకున్నారు. హరీశ్‌రావు వెంట మాజీ మంత్రులు సిం గిరెడ్డి నిరంజ న్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీ మన్నె శ్రీని వాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు ఆల వెంక ట్‌రేశ్వర్‌రెడ్డి, గిడ్డం గ్రం థాలయ శాఖ మాజీ చైర్‌పర్సన్ రజనీసా యిచంద్, టీఎస్ఎం ఐసీ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ రాగా.. వారికి జడ్చర్ల, భూత్వూర్, మూసా పేట, అడ్డాకుల, కొత్త కోట, మదనా పురం మండల కేంద్రాలతోపాటు నెలివిడి, కొత్తపల్లి, దుప్పల్లిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘ నంగా స్వాగతం పలికారు. జడ్చర్లలోని శ్రీస్టార్ హోటల్ వద్ద ఆగిన మాజీ మంత్రులకు స్థానిక నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానిం చారు. భూత్వూర్‌లో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరా జ్‌గౌడ్ పూలమాల, శాలువాలతో స్వాగతం పలికారు. కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, బీఆర్ఎస్ జిందాబాద్, ఆల నాయకత్వం వర్ధిల్లాలి, కేటీఆర్, హరీశ్‌రావు జిందా బా ద్ అం టూ నినాదాలు చేశారు. తమ అభిమాన నాయకులు వస్తు న్నారన్న సమాచారంతో ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్‌శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. ఆయా కార్య క్రమాల్లో జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ సుకేశినీ విశ్వే శ్వ ర్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జెడ్పీటీసీలు కృష్ణ య్య, బాలమణెమ్మ, దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్య క్షురాలు జయంతి, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలా ధ్య క్షుడు యాదగిరి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు, భూత్వూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బాలకోటి, రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మూసాపేటలో మాజీ మంత్రి హరీశ్‌రావుకు స్వాగతం పలికేందుకు వేచి ఉన్న బీఆర్ఎస్ శ్రేణులు

### అసమర్ధ ప్రభుత్వం : చిట్టెం

మక్తల్, నవంబర్ 20 : రాష్ట్రంలో వి ద్యావ్యవస్థ పూర్తిస్థాయిలో అంప శయ్యపై ఉందనడానికి మాగనూరు జెడ్పీహె చ్‌స్ లో ఫుడ్‌పా యిజన్ ఘటనే సాక్ష్యమని మా జీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహ న్‌రెడ్డి అన్నా రు. బుధవారం ఫుడ్ పాయిజన్ అయి వి ద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై ఆయన స్పందిం చారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు నాణ్య మైన పోష కాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అం దించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన ఏడాదిలోపే మధ్యాహ్న భో జనం ఫుడ్‌పా యిజన్ అయి విద్యార్థులు తీ వ్ర ఇబ్బందులు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాగ నూరు జెడ్పీహె చ్‌స్ లో ఫుడ్ పాయిజన్ కార ణంగా అస్వస్థతకు గురై చికిత్స పొందడం బాధాకర మైన విష యమన్నారు. దీనిపై విద్యాశాఖ అధికారు లు పూర్తిస్థా యిలో విచారణ చేపట్టి బాధ్యు లపై చర్యలు తీసు కోవడం తోపాటు నాణ్య మైన భోజనం అందిం చాలని డిమాండ్ చే శారు. లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆం దోళనలు చేపడు తామని హెచ్చరిం చారు.

## స్కూల్‌లో ఫుడ్‌పాయిజన్

- మాగనూర్‌లో వికటించిన మధ్యాహ్న భోజనం
- దాదాపు వంద మంది విద్యార్థులకు అస్వస్థత
- మక్తల్, మహ బూబ్‌నగర్ దవా ఖానలకు తరలింపు

మాగ నూర్, నవంబర్ 20 : మండల కేంద్రంలో ని హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం ఫుడ్ పాయిజ న్ అయి వందమంది విద్యార్థులు అస్వస్థతకు గుర య్యారు. అన్నం, పప్పు, గుడ్డు తిన్న తర్వాత విద్యా ర్థుల ఇబ్బందులను గుర్తించిన ఉపా ధ్యా యులు వెం టనే స్థానిక ప్రభుత్వ దవా ఖాన డాక్టర్‌ను పాఠశాల కు పిలి పిం చుకున్నా రు. 15 మంది విద్యా ర్థులకు ప్రథమ చికిత్స అందించి, అందరినీ మెరుగైన వైద్యం కోసం మక్తల్ ప్రభుత్వ ఏరియా దవా ఖానకు తరలించారు. అక్కడి నుంచి 15 మంది విద్యార్థుల పరిస్థితి విషమిం చడంతో మహ బూబ్‌నగర్ జనరల్ దవా ఖానకు తీసు కెళ్లారు. పెద్ద మొత్తంలో విద్యార్థులు ఫుడ్‌పా యిజన్‌కు గురైతే ఉ పా ధ్యా యులు బెదిరించి ఇంటికి పంపించారు. ఇంటికి వెళ్లిన కొంతమంది విద్యార్థులు ప్రైవేట్ ద వాఖానల్లో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న డీఈవో అబ్దుల్ గనీ మాగ నూర్ పాఠ శాలకు చేరుకుని విచారణ చేప ట్టారు. ఫుడ్ పాయి జన్ జరగడం కొత్తేమీ కాదని ఇది మూడోసారి అని విద్యార్థి సంఘాల నాయ కులు డీఈవోతో వాగ్వాదా నికి దిగారు. వంట ఏజెన్సీ, నిర్లక్ష్యం కార ణంగానే ఫుడ్ పాయిజన్ జరిగిందని విద్యార్థి సంఘాల నా యక కులు ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరు కుని వంట ఏజెన్సీ సిబ్బందిని తక్ష ణమే మార్చాలని డీఈవోతో డిమాండ్ చేశారు. వి షయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాటికి శ్రీహరి మక్త ల్ ప్రభుత్వ దవాఖాన, మాగనూర్ హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. సమస్యపై అక్కడున్న ఉపా ధ్యా యులను ఎంఈవోను వివరా లు అడిగి తెలుసుకున్నారు. ముందస్తు జాగ్రత్తగా మహ బూబ్‌నగర్ దవాఖానకు దాదాపు 15 మంది ని తరలించారు. తరలించిన వారిలో నందిని, శివ, ప్రియాంక, అనిల్, అంజలి, మహేందర్, ప్రశాంతి, రాకేశ్, నవ్య, భీమ్ శంకర్, జగదీశ్, విజ య్‌కు మార్, శివసాయి, మహేశ్, మధు ఉన్నట్లు డాక్టర్ అర్పోజ్ పాషా తెలిపారు.

సెలైన్ బాటిళ్లను స్వయంగా పట్టుకెళ్తున్న విద్యార్థులు

మహబూబ్‌నగర్ దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

## తృటిలో తప్పిన పెనుప్రమాదం

- స్కూల్ బస్సును ఢీకొన్న ట్రాక్టర్
- ఇద్దరు విద్యార్థులకు గాయాలు

బిజినేపల్లి, నవంబర్ 20 : మండలంలోని వట్టెం శివారు లో ఓ పాఠశాల బస్సును ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఢీకొట్టడం తో బస్సులో ఉన్న ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలు కా గా.. మరో 16 మంది విద్యార్థులకు తృటిలో ప్రమాదం త ప్పింది. స్థానికుల కథనం ప్రకారం.. బిజినేపల్లి మండలానికి చెందిన మేధాస్ ప్రైవేట్ పాఠశాల బస్సులో రోజూమాదిరిగానే తిమ్మా జీపేట మండలంలోని కోడుపర్తి, బిజినేపల్లి మండలం లోని రాంరెడ్డిపల్లి, వట్టెం, బాజీపూర్‌లో విద్యార్థులను ఎక్కిం చుకొని వస్తున్నారు. ఈ క్రమంలో వట్టెం నుంచి బాజీ పుల్ వెళ్లే మార్గమధ్యంలో పొలాల్లో నుంచి వేగంగా వచ్చిన ట్రాక్టర్ రోడ్డుపై వెళ్తున్న స్కూల్ బస్సును ఢీకొ ట్టింది. దీంతో బస్సులో ఉన్న 18మంది విద్యార్థుల్లో ప్రియాంక, చరణ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో పాఠశాల విద్యార్థులు భయాందో ళనకు గుర య్యారు. గమనించిన చుట్టుపక్కలవారు 108కు సమాచారం ఇచ్చి గాయపడిన విద్యార్థులను నాగర్‌కర్నూల్ ఏరియా దవా ఖానకు తరలించారు. కాగా విషయం తెలుసు కున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి బస్సు డ్రైవర్ మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

ప్రమాద వివరాలను తెలుసుకుంటున్న డీఈవో

**పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు**

బస్సు ప్రమాద ఘటనపై స్కూల్ యాజమాన్యానికి డీఈ వో గోవిందరాజులు షోకాజ్ నోటీసు అంద జేశారు. ఈ విష యం తెలిసిన డీఈవో మొదటగా ఘటనాస్థలానికి వెళ్లి ప్రమా దానికి గల కార ణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడారు. మేధామ్స్ పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు అం ద జ